The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DN Thursday 30-5-1935

౧౦-౩-౧౯౫

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సంపుటము ౧౦	తూప్రబజారు, హైదారాబాదు (దక్కన్)	౬ రూపాయలు
సంచిక ౭	శ్రీ యువనామ సం॥ వైశాఖ బ॥ ౧౩ గురువారము ౨౮—౮—౧౩౪౪ ఫ.	సం॥ చందా

3 నెలలు ఖైదు-౫౦౦ జుర్మానా

అఖాడా (వ్యాయామశాల) నియమావళి

ఆజ్ఞోల్లంఘనకు

వ్యాయామశాల రాజకీయములతో సంబంధముండకూడదు. ప్రతిఅఖాడా రిజిష్టరు కావలెను

అఖాడలనిగాని తాలింఖానాలనిగాని వేరు పేరువగాని నిజామురాష్ట్రములోనున్న వ్యాయామశాలల నిగరాని పరిశీలనము) కొరకు నియమములను జారీచేయుట యుక్తముగనుక, ఈ క్రిందివిధముగా ఆజ్ఞాపించబడుచున్నది

దఫా. [౧] ఈనియమములకు "నిజాంరాష్ట్రములోని అఖాడాలనియమములు" అని పేరు మరియు, జరీదా లో ప్రకటింపబడిన తారీఖునుండి ఇవిఅమలులోనికివచ్చును.

దఫా. [౨] (అ)విషయముగాని సందర్భముగాని అందుకువిరుద్ధముగానుండినచేతప్ప, "అఖాడా" అనుమాటలో, ఎచ్చటజనులుగాని ఒక ప్రత్యేకజాతిలేక జనసమూహముకు చెందినవ్యక్తులుగాని శరీరవ్యాయామముకొరకుసాధారణముగా కూడుచుందురో అట్టి ప్రతివ్యాయామశాలయును చేరును.

అపవాదము. (ముస్తస్నా) ఎచ్చట ఒక కుటుంబమువారు ప్రత్యేకముగా శరీరవ్యాయామము చేసెదరో అట్టిస్థలము "అఖాడా" అనిపించుకొనదు.

(ఆ) ఈ నియమముల కార్యములకొరకు, "శరీరవ్యాయామము" అనుదానిలో పకు, పట్టా, చికోష్టి, బాణములువేయుట, కత్తివిసరుట, తుపాకికాల్చుట మరియుఇట్టివేయగు శూరకృత్యములు సాధనచేయుటయును చేరును.

(ఇ) "అఖాడాస్థాపకులు" అనగా అఖాడానుస్థాపించువారు [illegible] అఖాడా [illegible] అని అర్థము.

(ఈ) "అఖాడా సభ్యులు" అనుదానిలో శరీరవ్యాయామముకొరకు అట్టి అఖాడాలో చేరువారందరునుచేరుదురు

(ఉ) "ప్రాతిఅఖాడాలు" అనగా ఈనియమములు అమలులోనికవచ్చుసమయమున నిజాంరాష్ట్రమునఉన్న అఖాడాలు అనిఅర్థము.

దఫా. [3] ప్రాతిదైననుసరే క్రొత్తదైననూ సరే ప్రతిఅఖాడా పేరుయును జిల్లాలలో జిల్లా అవ్వాలుతాలూక్దారుకచేరిలోను నగరము మరియు నగరపరిసరము (బల్దా బేరూనేబల్దా) లలో కొత్వాలీబల్దాకచేరీలోను రిజిస్టరీ చేయించుకొనితీరవలయును.

దఫా. [౪] (అ) ఈనియమములుఅమలులోనికివచ్చిన తారీఖునుండి ఒకనెలదినములలోగా ప్రాతఅఖాడాలస్థాపకులు వాని పేర్లురిజిస్టరుచేయించుకొనవలయును.

(ఆ) రిజిస్టరీకొరకు ఇచ్చుకొనుదరఖాస్తులో ఈక్రిందిసంగతులను వివరింపవలయును

[౧] (చిన్నమొదల) పేరు, అఖాడాస్థలము.

[౨] అఖాడాఉద్యోగులసంఖ్య, పేర్లు వారి కర్తవ్యములు

[3] జీతములు తీసికొనునట్టియు, గౌరవముకొరకు (జీతములేకుండ) పని చేయునట్టియు నౌకరుల సంఖ్య, పేర్లు, వారికర్తవ్యములు,

[౪] అఖాడాసభ్యులసంఖ్య

[౫] అఖాడాస్థాపించుటలోగల ఉద్దేశము, అఖాడాలో సాధనముచేయబడుచున్న శరీరవ్యాయామ విధములు వివరించవలయును-

[౬] జమచేయబడినచందాధనము,చందాప్రోగుచేయుపద్ధతి,ఖర్చైపోయిన వయికము,నిలువద్రవ్యము-

దఫా. (౫) ఏమనుష్యుడైనను క్రొత్త అఖాడా స్థాపించదలచినచో పైదఫాలోని అంశములను వివరించుచుసెలవుకొరకుదరఖాస్తును ౩వ దఫాలోచెప్పబడియున్న కచేరీలో దాఖలుచేయవలెను

దఫా (౬) (అ) ఇట్టిదరఖాస్తుదాఖలు అయినమీదట, జిల్లాలలో జిల్లాఅవ్వాలు తాలూకుదారు, నగరములో కొత్వాలుబల్దా ఇట్టిఅఖాడాను స్థాపించుటకుపరిపాలనావిధానముల (మహాలే హెజ్జాజామీ)ను బట్టి సెలవియ్యవలయునా వలదా అనిఆలోచించవలయును మరియు ఆక్షేపించదగినవిషయము ఏదియులేనిపక్షమున ప్రతిస్థితిలోను సెలవుయియ్యబడును-

(ఆ) సెలవుపొందినఅఖాడాలనువేరొకచోటికమార్చవలసియున్నపక్షమునను లేక అట్టిఅఖాడాయొక్కపాలకు[మునతజీము]లలోను నౌకరుల లోను మార్పుగలిగిన పక్షమునను,అట్టిమార్పుగలిగినవారముదినములలోగా ఆసంగతిఅధికారముకల హోదేదారులకు అఖాడాపాలకులు తెలుపవలయును-

దఫా (౭) జిల్లాలలో జిల్లా అవ్వాలు తాలుకుదారు నగరములోను పరిసరములలోను కొత్వాలుబల్దా తమపరిపాలనాహద్దులలో సెలవుపొంది పనిచేయుచున్న అన్నిఅఖాడాలపేర్లు దఫా[౪]లోని (అ)లోచెప్పబడినవివరములుసహా ఒక రిజిస్టరులో వ్రాసికొనియుంచవలయును

దఫా(౮) [అ] జిల్లా అవ్వాలుతాలుకుదారులును,బల్దాకొత్వాలును జిల్లాకొత్వాలి మొహతెమీములును తమపాలనహద్దులలోనున్న అఖాడాలను చూడవచ్చును- పరిశీలన [తనిక్కీ] చేయవచ్చును- మరియుబల్దాకొత్వాలు ఈపనిని తననాయబులకును మదద్గారులకును జిల్లాల కొత్వాలీ మొహతెమీములు తమమదద్గారులకును అప్పగించవచ్చును-

(ఆ) తమతమఅధికారఆవరణములలో ఉన్న అఖాడాలయొక్క స్థితిగతులను బాగుగా తెలిసికొనియుండుటయు వాటిఉద్దేశములు శరీర వ్యా

గ్రామమువరకు మాత్రమే పరిమితి కలిగియుండువ ట్లును రాజకీయవిషయములతో వాటికిసంబంధము లేకుండునట్లును యీ మాటలను పై తాకీదు చేయుట కర్తవ్యమైయున్నది-

[౫]బల్దాకొత్వాలుయొక్క నాయబులు మదద్గారులును మొహతమీము మదద్గారులున్ను పైన అఖాడాను పరిశీలించినప్పుడు దానినోటు నివేదిక బల్దాకొత్వాలుకు లేక కొత్వాలి మొహతమీము ద్వారా జిల్లా అవ్వలు తాలుకుదారుకుఆయాసందర్భమునకుతగినట్లు తప్పక పంపించవలయును-

[౬]అఖాడాస్థాపకులు ఉద్యోగులు నౌకరులు పరిశీలనా చేయు అధికారులకు సర్వవిధములగు సౌకర్యము లప్పుడు కలిగించవలయును- వారడిగిన మహిజరు దాఖలుచేయవలయును.

దఫా[౯](అ)ఏదేని అఖాడాలో రాజకీయాందోళనము కనబడినను చిక్షయచేసుకొనుటకై యిచ్చిన దరఖాస్తులో చూపబడినఉద్దేశములకు విరుద్ధము గా జరుగుచున్నను జిల్లా అవ్వలు తాలుకుదారునకు బల్దా కొత్వాలు ఆ అఖాడాను ఎత్తివేయవచ్చును

[ఆ] జిల్లా అవ్వలు తాలుకుదారుగాని బల్దా కొత్వాలుగాని ఏదైనా అఖాడాలను యెత్తివేయవలసినదని ఆజ్ఞ యిచ్చిన యెడల అట్టి అఖాడాస్థాపకులు దానిని యెత్తివేయవలెను.

దఫా(౧౦)[అ] ఏదైనా అఖాడా సంబంధము న దానిసభ్యులు గాక జనులుకూడ పాల్గొనునట్టి బహిరంగ సభను సమావేశపరచగోరిన యెడల అట్టి సభయొక్క తారీఖు సమయము స్థలము లవివరముల తో రెండు వారముల కు ముందు జిల్లాలలో అవ్వలు తాలుకుదారుకును నగరములోను పరిసరములలోను వారముదినములకు ముందు బల్దా కొత్వాలుకును తెలియజేయుట.

(ఆ) ఖాడాలో సంవత్సరముపొడుగునను జరిగినపనియొక్క వివరములు కలవార్షిక నివేదిక [సాలానారిపోర్టు] యొక్క నకలు జిల్లా అవ్వలు తాలుక్దారుకు చేరునట్లు బల్దా కొత్వాలుకు చేరునట్లు [ఆయాసందర్భమునకు తగినట్లు] మైనెల మధ్యమువరకు పంపించుట మరియు,

(ఇ)అఖాడా సభాసదుల పేర్లు పరిశీలనచేయు అధికారి పరిశీలనసమయములో చూచుకొనుటకై ఒకరిజిష్టరులో వ్రాసియుంచుట.

దఫా[౧౧]అవసరములనుబట్టి నప్పుడప్పుడు ఈ నియమములలో మార్పుచేయు నధికారము సర్కారువారికి కలదు- యట్టిస్థితిలో జరీదా పలామియా ద్వారా ప్రకటించి జనులకు తెలుపబడును.

దఫా[౧౨] పై నియమములోని ఆజ్ఞనుల్లంఘించినచో అట్టి యఖాడా ఎత్తివేయబడును- లేక తప్పిదము చేసినవానికి నూరురూపాయలవరకు జుర్మానా చేయవచ్చును- జుర్మానా చెల్లించనిపక్షమున ౩ నెలల సాదా ఖైదు శిక్ష విధించవచ్చును.

దఫా[౧౩]బల్దాకొత్వాలుయొక్కయు జిల్లా అవ్వలు తాలూక్ దారుయొక్కయు హుకుముపై యిన మురాఫా [అప్పీలు] మొతమదు సర్కారు పోలీసు గాని అబాలతుకొత్వాలిఉమూరు కేఅమ్మాలవద్ద చేయవచ్చును.

ఇస్తిగా పాత్రి [ఫిర్యాదు] మహాకమే సర్కారు [బ్రాహ్మణ్య కార్యాలయము] వారియంగీకారము పొందినమీదట జరుగగలదు.

(జరీదావలామియూసర్కారు రెకాలీ ౧౮ తీరు ౧౩౪౮ ఫసలీ నంబరు: ౫౯)

బహిరంగలేఖ

శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు,

హైదరాబాద.

హిందీవ్యాప్తిదారు మహాశయా!

ఈ బహిరంగలేఖ వ్రాయుటకు నాకు ఉపక్రమించినాను [illegible] క్షమించవలెను చెప్పండి మీ అభిప్రాయములను [illegible] విషయములమీద ప్రసిద్ధవ్యాసము వ్రాయుటకు పూనుకొని అల్లరిపిల్లలతో మాట్లాడేందుకు అవసరమగునని యోచించి ఇట్లా ఈ గోలకొండ పత్రిక ద్వారా మీకు, సహృదయులగు పాఠకులకు సంబోధించుచున్నాను. మీ సభ వ్యాఖ్యానములోని విషయాలను దృష్టిలో పెట్టుకొని మీరు Torch Light focus చేసిన విషయముల మీద మనస్సు లగ్నము చేస్తున్నాను.

మహాశయా! మీరంతా హిందీవ్యాప్తిదారు లెందుకయ్యారండీ? మీ రెవరు నివసించిన శాస్త్రి గారంతా ఉపన్యాసాదులలో తెలుగులో మనవిచేసుకున్నారు తాము తెలుగులో మాట్లాడలేమని, యెనిమిది సంవత్సరాల్నుంచి వారి తెలుగువక్తృత్వం పూర్తిగా హించినవి అందులో తెలుగులో వారి భావాల్ని విశేషంగా వ్యక్తపరచడం వారికి సాధ్యమని సెలవిచ్చారు కానీ మీరు మీ దారే యిత్తునుకొనుచున్నారా శ్రీ వాడిపాటి మాధవరావుగారు మీకు హిందీలో విశాలమైన జ్ఞానాన్ని ప్రవహింపచేయటంలో ఎందుకు అడ్డుతగిలి తెలుగులో చెప్పుమంటే మీరేమన్నారో జ్ఞాపకం చేసుకోండి ఉపన్యాసకులు హిందీలో మాట్లాడుతూ వుంటే మాతృభాషా హిందీలో మాట్లాడతామంటారా మీరే చెప్పండి. ఆ ఉపన్యాసకుడు ద్వితీయ నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభకు అధ్యక్షులు శ్రీ రావి నారాయణరెడ్డి అంధులకు [illegible] రాష్ట్ర ఆంధ్రులు వారి ఆంధ్రమాత మీ సేవకోసం ఎదురుచూస్తోంది ఆంధ్రభాషని ఆంధ్రత్వాన్ని, ఆంధ్రరక్తాన్ని మీరే గౌరవించకపోతే యింకెవరు గౌరవిస్తారు సెలవియ్యండి? మీ స్ఫూర్తి కాదు [illegible] యిదివరకే మీరు అవమానం [illegible]

ను. Practice [illegible] Practice [illegible] చేయాలి చెప్పండి! చూస్తే కదండీ [illegible] శ్రీవారి ఆంధ్రభావమే ఆంధ్రులకు [illegible] పించడం వారి కర్తవ్యమని ప్రబోధించరా! ఇంతకంటే కలాన్ని కరచిపోయేది [illegible] ద్వివేదులు సమర్థించడం [illegible] తీర సంపాదించడం [illegible] ప్రపంచంలో [illegible] వారి [illegible] అవసరం లేదనుకుంటారా [illegible] మాతృభాష ఏ విధమంటారా [illegible] మీరే తెలియజేయండి మాతృభాష [illegible] శ్రీమాడపాటి హనుమంతరావుగారు వారిని చూసి [illegible] పాపం, అనుభవము పాపం [illegible] ఆంధ్రోద్యమం [illegible] మాట వారికోసం మీరు [illegible] దాని [illegible] నిరంతరం కృషిచేసిన [illegible] మహారాష్ట్రులను చూడండి శ్రీఖండే [illegible] మహారాష్ట్ర తెలియకపోయినా [illegible] మహారాష్ట్రంలోనే మాట్లాడడం [illegible] మీరు హిందీలో మాట్లాడ లేరు కదా [illegible] ఇదివరకే [illegible] కూడా, ఆంధ్ర, [illegible] ఉపన్యాసాలు, [illegible] చెప్పగలరా మీకు [illegible] ఆంధ్రులకే [illegible]

— అల్లరిపిల్లగాళ్ళు

ఖద్దరు పేరుమారుట

[illegible] ఖద్దరు [illegible] ముఖ్యమైన [illegible] నూతన నామకరణ [illegible] సర్వభారతీయ గొప్ప అధికారులు [illegible] తెలిసినది

యస్. యల్. టైపు
సెంట్రిఫ్యూగల్
పంపు

కిర్లోస్కర్ పంపులవల్ల

యితర యస్. యల్. టైపు సెంట్రిఫ్యూగల్
పంపులవల్ల కలుగులాభముకంటె

యెక్కువలాభము

చౌకాతక్కువధరలకే

లభించును

చిన్న జమీందార్లకైనను, పెద్దజమీందార్లకైనను యీపంపు నీరుకట్టుటకు చాలా ఉపయోగకరమైనది. నూర్లకొలదిమంది వ్యవసాయకులు యీపంపునుపయోగించి సంపూర్ణ సంతృప్తిని పొందుచున్నారు. వెలపనగా యీపంపు చాలకాలము తృప్తికరముగా పనిచేయును.

[illegible]

కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్,

కిర్లోస్కర్వాడి [illegible]

డిస్ట్రిబ్యూటర్లు:—

హాబిబ్ అండుకో,

[illegible] హైదరాబాదు (దక్కన్)

జాబులు

శాఖాభేద సంస్కరణము

[illegible]

ఇట్లు
అనంతారెడ్డి దేశముఖు

ఉచితము ఉచితము

ఫ్యాక్టరీ ఒకటి ఉచితము

Unbreakable Pocket Watch

ఇదొక్కటే ఖరీదుగల గడియారమే కాని ఇదియొక్క ... గలదానితో సమానముగ పనిచేయగలదు ... అందముగ తయారుచేయబడినది ... [illegible]

K. Ray & Sons 30, Barnala, Patiala

జిల్లాల వార్తలు

పూర్వపు తహసీల్దారుపై సివిలుడిక్రీ

కూతురును జంపిన తండ్రి

అలంపూరు తాలూకా వార్తలు

ఖూనీ

[illegible]

అలంపూరు రోడ్డు

[illegible]

బ్రహ్మేశ్వరాలయము

[illegible]

క్లబ్బు

[illegible]

[illegible]

పూర్వపు తహసీల్దారుగారిపై డిక్రీ

[illegible]

తాలూకా పరిస్థితులు

[illegible]

నీటి వసతులు

[illegible]

గోనేరు

[illegible]

ఇదివరకందుకు మేలే!

(ఎరుపాలెం)

[illegible]

ఇట్లు
(ఎరుపాలెం) [illegible]

బీదులలో ఇంటిపన్ను

[illegible]

ఒక కమ్మ వితంతూద్వాహము

ఖమ్మంమెట్టు తాలూకా పెదమండువ గ్రామమునందు [illegible] శ్రీయుత అయుతరాజు వేదికంటి బాబా రావుగారి యాజమాన్యముతో [illegible] కమ్మ వితంతు వివాహము [illegible] జయ ప్రదముగ నెరవేరెను

[illegible]

[illegible] పరిసర గ్రామములగు [illegible] ఖానాపురం, [illegible] అమ్మపేట [illegible]

[illegible]

శ్రీయుత [illegible] గారు చెన్నకరం
[illegible]
[illegible] అమ్మపేట
[illegible] ఖానాపురం
[illegible] శ్రీపురం
[illegible] గారు
[illegible]
[illegible]
[illegible] రామయ్యగారు [illegible]

సుగంధికా సరస్వత తైలము

ఇది [illegible] తయారు

ఇది అన్ని విధముల [illegible] మెదడుకు [illegible] చెవి వ్యాధుల [illegible] గోల్డు మెడల్సు పొందియున్నది— ౬ ఔన్సు సీసా 1కి రు 1-౦-౦

అమృతరస

[illegible] తయారు

సైత్యము [illegible] రక్తశుద్ధి చేసి [illegible]

౬ ఔన్సుల సీసా ౧కి రు ౦-12-౦

అమృత టూత్ పేస్టు

సు ప్రసిద్ధ [illegible] ట్యూబు 1కి రు 1-౦-౦

యూనివర్సల్ మెడికల్ వర్క్సు ఆఫ్ ఇండియా

ప్రొప్రైటరు, డా. వి. నరసింహం.

వరంగల్ దక్కన్, యన్. యస్. రైలు,

టోల్‌గేటు రెండు అణాల క్రింద రెండు ఎడ్లు బండి జప్తు

ఖమ్మం

న్యాయవాద పదవికి రాజీనామా ఇచ్చినవారును శ్రీ [illegible] కార్యదర్శియు [illegible] గ్రామాంతరము వెళ్ళి [illegible] బండిలో [illegible] టోల్ గేటువారు బండి [illegible] రెండణాలు [illegible]

[illegible] లక్ష్మీనరసింహారావుగారు [illegible]

[illegible]

భారతదేశములో చెరుకుపంట

తగ్గుదల వలన నష్టము

భారతదేశములోని [illegible] చెరుకుపంట [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

స్థానిక వార్తలు

హైదరాబాదు యువరాజుగారి వేట

హైదరాబాదు యువరాజుగారు [illegible] పెద్దపులులను [illegible] సంహరించిరి

ఉస్మానియా వైద్యశాల

ఉస్మానియా [illegible] ఎం. బి. బి. యస్. [illegible]

[illegible]

[illegible] నిర్ణయించినారు

సాయుధులగు దొంగలు

[illegible] దొంగల [illegible]

ఒకదినపు సెలవు

[illegible] సెలవు [illegible]

ఇటలీలో వెండినాణెముల చెలామణికి స్వస్తి

ఇటలీలో వెండినాణెముల చెలామణి [illegible] ఇటలీ ప్రభుత్వము [illegible]

ప్రపంచ పత్రికా సంపాదకుల సభ

ప్రపంచ [illegible] సభ [illegible]

[illegible] బెంగాల్, [illegible]


బేగంపేట కన్యా గురుకుల బాలికలు



ఋషులవలె ధ్యానమగ్నలగు బ్రహ్మచారిణులు



గురుకుల కన్యల క్రీడలు



శ్రీమతి సుశీలా దేవి



శ్రీమతి [illegible]
కన్యా గురుకుల అధిష్ఠాత్రి

ఆర్యసమాజీకులపై లింగాయతుల అనుమానము

ప్రభుత్వము వారికి విజ్ఞప్తి

లింగాయతుమతస్థులు, హాస్తిఖేడు వాస్తవ్యులు [illegible] ఆర్యసమాజీకులు [illegible] ప్రభుత్వము వారికి విజ్ఞప్తి [illegible]

వినాయకరావు ఎన్నిక

[illegible]

[illegible]లనుండుటకై సెలవు

[illegible] బహాదూరు గారు [illegible] నెల [illegible] పనిచేయుటకై ప్రభుత్వభృత్య [illegible] యున్నారు.

[illegible]బునాబాం ఆబ్కారి

[illegible] మహమ్మదు [illegible] గారి [illegible] నిర్ణయింపబడెను.

ముల్కీ ఇండ్లుకాలుట

[illegible] ఇచ్చట నిప్పంటుకొని [illegible] కాలినవి.

[illegible]

[illegible]

[illegible]

[illegible] విశేర్పబడినది.
[illegible]

అడ్వైజర్ ఇంచీఫ్

[illegible]

[illegible]లనామ్నాయ[illegible] సుందిరము

[illegible]

నిజాం రాష్ట్ర

మున్నూరుకాపు ప్రథమ మహాసభ

చిత్తు తీర్మానములు

౧.

సర్వజనప్రియులగు మన ప్రభువు హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాం సర్కారువారికి ప్రజల క్షేమాభివృద్ధికై సల్పిన అనేకోపకారములకు కృతజ్ఞతను దెల్పుచు వారికి భగవంతుడు చిరాయురారోగ్యైశ్వర్యముల నొసంగవలయునని యీ మహాసభవారు ప్రార్థించుచున్నారు.

విద్యా విషయములు

౨.

మున్నూరుకాపు కులస్థులలో విద్యావంతులైనవారి సంఖ్య అతితక్కువగా నున్నది కనుక మాతృభాషయందు విద్య నభ్యసించుటకు పాఠశాలల నేర్పాటు చేయుటకు ప్రయత్నించవలయునని కులసోదరులను యీ మహాసభవారు ప్రార్థించుచున్నారు.

౩.

బాలబాలికలలో విద్యావ్యాప్తి చేయుటకు నిర్బంధ ప్రారంభ విద్యావిధానమును రాష్ట్రములో ప్రవేశపెట్టవలయుననియు, నూతన విద్యావిధానమునందు ఉన్నతవిద్య మాతృభాషయందే ఇచ్చునట్లు శాసించవలయుననియు, ఈ మహాసభవారు మహాఘనత వహించిన ప్రభుత్వము వారిని ప్రార్థించుచున్నారు.

౪.

జిల్లాలలోని మనకులపు బాలురకు ఉన్నతవిద్య సంపాదించుటకు సౌకర్యములు ఎక్కువగా కలుగుటకై, నగరమున వసతిగృహము Hostel స్థాపించవలయుననియు దానికై పనిచేయువారిని నియమించుటకై సాహాయ్యము చేయవలయునని కులసోదరులను ప్రార్థించుచున్నారు.

౫.

గ్రామపాఠశాలలందు వ్యవసాయవిద్యను ప్రవేశపెట్టవలసినదని ప్రభుత్వమువారికి యీ మహాసభవారు విజ్ఞప్తి చేయుచు, యీ విధానమును త్వరలో అమలులోనికి దెచ్చుటకై విద్యాశాఖవారిని కోరుచున్నారు.

౬.

మనకులసోదరులలో వయసుమీరినవారియందు విద్యాప్రచారము కలుగుటకై రాత్రిపాఠశాలలను అవసరమగుచోట్ల స్థాపించవలయునని కులసోదరులను యీ మహాసభవారు కోరుచున్నారు.

మత విషయము

౭.

మనకులస్థులలో శుభాశుభ కార్యములందు పౌరోహిత్యము నడుపుటకై స్వకులసోదరులలో తగినవారిని సిద్ధపరచుట ఉచితమని యీ మహాసభవారు అభిప్రాయపడుచున్నారు.

౮.

మృతసంస్కారములందు ఋగ్వేదమార్గములను పాటింపవలెనని యీ మహాసభవారు నియమపట్టుదలతో దీనిని నిర్వహించవలయునని స్వకులసోదరులను హెచ్చరించుచున్నారు.

౯.

అమ్మవారి పండుగల సందర్భములలో పవిత్రములగు దేవాలయము లందు జీవహింస చేయగూడదనియు జాతిక్షేత్రమునకు అత్యుత్తమమైనదనియు ఈ మహాసభవారు ప్రబోధించుచున్నారు.

సాంఘికము

౧౦.

బాల్యవివాహము మనకులమువారి విద్యాభివృద్ధికి అడ్డుగా నున్నది కనుక ౧౮ సంవత్సరముల బాలికలకును, ౨౦ సంవత్సరముల బాలురకును వివాహము చేయకూడదని కులసోదరులను సోదరీమణులను ఈ మహాసభవారు హెచ్చరించుచున్నారు.

౧౧.

అ) వివాహము లందు వరదక్షిణ నిషేధము చేయవలయుననియు, కన్యాశుల్కము నివర్తించవలయుననియు,

ఆ) వివాహములలో వృథావ్యయములను తగ్గించి, అనావశ్యక ఆచారములను తొలగించవలయుననియు కోరుచు సూచించుచున్నారు.

౧౨.

ఆ రజస్వలలైన మీదట ప్రస్తుతము జరుగు మహోత్సవములను నిషేధము చేయవలెనని యీ సభవారు కోరుచున్నారు.

౧౩.

కొత్తగా ఇచ్చిన ప్రభుత్వ వివాహ చట్టము "కీ ఫర్మాను" యను పేరుతో జరుగుచుండుటను వివాహములందు ఈ మహాసభవారు ప్రోత్సాహపరచు

౧౪

హైదరాబాదు నగరమున విశాలమైన కరణాలయము స్థాపించి యావత్కులమును యీ మహాసభవారు గ్రహించుచు, అట్టి సంస్థను స్థాపించుటకు కృషిసల్పవలయునని యీ మహాసభవారు కులసోదరుల ప్రార్థించుచున్నారు.

ఆర్థికములు

౧౫.

ప్రతి గ్రామమునందును కులసోదరులు సహకారపద్ధతిని వ్యవహారము నడిపించుటకై గ్రామసంఘములను, పంచాయతీ సంఘములను స్థాపించుకొనుటకై కులస్థులను ఈ మహాసభవారు కోరుచున్నారు.

౧౬.

మున్నూరుకాపు సోదరులను సోదరీమణులను స్వదేశీయ వస్త్రములను ధరించియుండునట్లు మరియు స్వదేశ పరిశ్రమలను ప్రోత్సాహించుటయే తమ ధర్మమని ఈ మహాసభవారు సూచించుచున్నారు.

౧౭.

మనకులస్థులలో కొందరు కనులకు తగిన ధర్మశాస్త్రములు లేనందున స్వకులాభివృద్ధి కొరకు వారియందు ప్రేమభావము కలుగునట్లు ఈ మహాసభవారు కులసోదరులను కోరుచున్నారు.

౧౮.

కులనామమును నిర్ణయించుటకు గురించి భిన్నాభిప్రాయములు గలవు కనుక యీ విషయమును పరిశోధించి ఏకాభిప్రాయము నిర్ణయించుటకు ప్రముఖులగు కొందరితో యీ మహాసభపక్షమున నియమించబడిన సంఘము యొక్క నివేదికను స్థాయిసంఘమునకు మూడు మాసములలో పంపించవలయునని తీర్మానించనైనది.

ఇతరములు

౧౯.

యీ మహాసభవారి తీర్మానములను అమలులో పెట్టుటకును, రెండవమహాసభ జరుగువరకు యవసరమగు కార్యముల నిర్వహించుటకును యీ క్రింది వారిని స్థాయిసంఘ సభ్యులుగా ఎన్నుకొనుచున్నారు.

తుంగా సాంబయ్య, ముత్యాల రాజన్న — ఉపాధ్యక్షులు	ఎస్. వెంకటస్వామి వకీలు — ఆహ్వాన సంఘాధ్యక్షుడు
ఎల్లా సత్యనారాయణ — కోశాధిపతి	వి. నరసింహులు — కార్యదర్శి
ప్రధాన దళవాయకుడు	

రాజా శ్యామరాజా బహదరు

ప్రభుత్వప్రకటన శాఖవారీక్రింది ప్రకటనమును చేసియున్నారు:—

నవాబు వలీయుద్దౌలా బహద్దరువారి మరణమువలన ఖాళీయైన సదరుల్ మొహాము పదవిపైన రాజా రాయరాయాన్ రాజా శ్యామరాజా బహద్దరుగారు మూడుసంవత్సరముల కొరకు ఏర్పరుపబడుచున్నారు. నవాబు వలీయుద్దౌలా బహద్దరుగారి క్రిందనుండిన శాఖల ప్రతిష్టలు అన్నియు ఉన్నత విద్యాశాఖతప్ప నవాబు అఖీల్ జంగు బహద్దురుగారికి అప్పగించవలయును. నవాబు అఖీల్ జంగుగారి స్వాధీనమునందుండిన శాఖలు రాజా శ్యామరాజా బహద్దరుగారికి అప్పగింపబడేలయును.

విద్యాశాఖనవాబ్ హైదర్ నవాజ్ జంగు బహద్దరు స్వాధీనమున నుండవలయును. ఈ కొత్త ఏర్పాటులు జూలై ౧ మొదటివారమునుండి అమలులోనికి వచ్చును.

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు:—బొంబాయి

బ్రాంచీలు:— అహమ్మదాబాదు; అమృతసరు; ఆగ్రా; ఔరంగాబాదు; కలకత్తా; కాన్పూరు; ఢిల్లీ; గోరఖ్పూరు; జైపూరు; హైదరాబాదు-దక్కన్; హైదరాబాదు-సింధు; జాల్నా; జలగాం; కరాచి; లాహోరు; లాతూరు; అకోలా; అయోధ్యాపూరు; రంగూను; రాయచూరు; షోలాపూరు; శంకరపేట; సికింద్రాబాదు; సూరతు; వరంగల్లు.

ఇంతేగాక యింకను ౩౦ పేఆఫీసులు ఉన్నవి.

౧౫—౧౧—౧౯౩౮ నాడు లెక్కలలోనుండినవి

అప్పులు		ఆస్తి	
వాటాలు జారీచేయబడిన మూలధనము...	రూ ౩,౩౬,౦౦,౦౦౦	నగదు (కొట్టు, ప్రభుత్వముపై ఓవరు డ్రాఫ్టులు, ఇతరములైన అర్ధశేష సెక్యూరిటీలు.	రూ. ౩,౯౫,౫౫,౦౦౦
చెల్లింపబడిన మూలధనపువాటాలు...	రూ ౧,౬౮,౦౦,౦౦౦	ప్రభుత్వపు మరియు యితర సెక్యూరిటీలపై అప్పులు	రూ. ౩,౫౪,౭౪,౦౦౦
రిజర్వు మరియు కంటింజెన్సీఫండు	రూ ౮౦,౦౦,౦౦౦	డిస్కౌంటుచేయబడిన బిల్లులు ...	రూ. ౨౨,౩౫,౦౦౦
డిపాజిట్లు, బ్యాంకులను, చెల్లింప		భూములు, బిల్డింగులు	౧,౧౫,౦౭,౦౦౦
జరిగిన బిల్లులకును, యింకను యితరము		బ్రాంచిలెక్కల వద్దుబాట్లతోసహా	
లకు సంబంధించిన అప్పు	రూ ౨౫,౦౫,౯౦,౦౦౦	వివిధములు	రూ. ౨,౩౩,౧౪,౦౦౦
బ్రాంచిలెక్కల వద్దుబాటులతో		నగదును, బ్యాంకులలోను, యుద్ధపుఋణపు బాండురూపమునను, గవర్నమెంటు పేపరురూపమునను, ట్రెజరీబిల్లుల రూపమునను, వాటాలరూపమునను, డిబెంచర్ల రూపమునను, ఇతరరూపమున	
వివిధములు	రూ ౪,౦౦,౦౪,౦౦౦	మున్నపగది	రూ. ౧౯,౭౯,౫౫,౦౦
రూ.	౩౦,౪౩,౯౪,౦౦౦		రూ. ౩౦,౪౩,౯౪,౦౦౦.౦

ప్రతివిధమైనమారకము, బ్యాంకింగువ్యాపారము జరుపబడును.

ఇ. థామస్,

ఏజంటు,

హైదరాబాదు—దక్కన్ బ్రాంచి.

మహావసంతకుసుమాకరము

ఇయ్యది మధుమేహమను వ్యాధికిజిక్కి సౌఖ్యములకు దూరులైనవారి పాలిటికిని యితర మేహముల పాలిటికిని శ్రీరామబాణము, శుక్లనష్టము, మూత్రగరోగములు, సమస్త సెగరోగము, శ్వాస, కాస, క్షయ, మొదలగువ్యాధులనుండి విముక్తినొందించి సంభోగశక్తి, వీర్యవృద్ధి కలుగజేయుటయందసమానప్రజ్ఞగలది స్త్రీల త్రివిధ కుసుమవ్యాధులు, గర్భస్రావ పతనదోషములను, నివారింపజేసి దేశ వంశ్యపతిష్టలకు అలంకారమగు సత్సంతానము సంపాదింపజేయును. తులం ౧కి రు ౩-౦-౦

నోటు:— వశాస్త్రీయమైన ఔషధములు సిద్ధముగానున్నవి. కోరువారికి కేటలాగు ఉచితము.

శ్రీ ఆయుర్వేద ఫార్మసి.

ప్రొప్రైటరు, ఆయుర్వేదవిశారద, కొత్త వెంకటనారాయణగుప్త యం. బి. హెచ్. ముట్టుకుంటలు, హైదరాబాదు.

ఎచ్, యస్, యల్, సి; పరీక్షా ఫలితములు

కడతేరినవారి పేర్లు

[గతసంచిక తరువాయి]

వివేకవర్ధనీ హైస్కూలు

[illegible]

వెస్లీహైస్కూల్ సికింద్రాబాదు

[illegible]

శ్రీల ఉస్మానియా యూనివర్సిటీ కాలేజి

[illegible]

కీస్ హైస్కూల్, సికింద్రాబాదు

[illegible]

స్టేన్లీ బాలికల హైస్కూలు

[illegible]

శ్రీమతి సుభద్రాదేవి [గోఖలే స్కాలర్] ౧వ తరగతి

[illegible]

ఏబడినుండిగాక విడిగా పరీక్షకు పోయినవారు

[illegible] బి. పత్రికరు. [illegible] దిగంబర డి. [illegible] [illegible] దిగంబరరావు [illegible] డి. అలిశా [illegible] [illegible] జి. అప్పలనరసయ్య [illegible] గోపాల్, ఎచ్, జాగీర్దారు [illegible] గోవిందు [illegible] గులాం [illegible] సుబ్బారావు [illegible] హనుమంత్ జి [illegible] ఎచ్ శ్రీనివాసరావు [illegible] క్రమ్రుద్దీన్ [illegible] కే కృష్ణారావు [illegible] కే కృష్ణమూర్తి [illegible] కే కృష్ణారావు [illegible] కే. కే. పురుషోత్తం [illegible] మాధవరావు [illegible] మహమ్మదు అబ్దుస్ సమదీఖాన్ [illegible] మల్లయ్య [illegible] యం. [illegible] గోపాలకృష్ణశెట్టి [illegible] యం [illegible] [illegible]

[illegible]

ప్రతిరోయు యంత్రము క్రొత్తది

[illegible] అనేకవ్యవసాయసంబంధములగు పనుల కు మనుష్యులకష్టము అక్కరలేకుండా యంత్రములు కనిపెట్టబడినవి, ఇటీవలనే ప్రత్తివెల్లనుండి పత్తిప్రతిరోయుటను గాని, [illegible] కలుగుచేరకలియకుండా శుద్ధముగా ప్రత్తివిరోయుటకు యంత్రము లేకుండెను. అట్టివి [illegible] కూలీలచేత ఉపయోగించబడుచుండిరి ఇప్పుడు అట్టియంత్రమొకటి కనిపెట్టబడినది. [illegible] 3000000 డాలర్ల ప్రయత్నము యిప్పటికి ఫలించినది. ఈయంత్రముచే కూలీవాండ్రు ౧౧ వారములలో [illegible] ప్రత్తి 3౪ గంటలలో [illegible] ఆ యంత్రము పేరు రస్టుహార్వెస్టర్.

౧౯౦౫ వ సం॥ కు వెనుకనే

బరోడా సంస్థానపు వైద్యాధికారియగు డాక్టరు [illegible] గారు [illegible]; "మీరు లోధ్ర మందు పంపినందుకు మీకు అనేక వందనములు. ఆమందు నావద్దకు వచ్చురోగులకు యెంతో లాభము చేసినది. లోధ్ర మాహాత్మ్యమంతటను అందరిచే ఉపయోగింప బడునట్లు చేయుటకు నేను నాశక్తికొలది యత్నించు చున్నాను."

నేడు

[illegible] పట్టణము, [illegible] యం. [illegible] ౧౯-౭-౩౫ నాడు యిట్లు వ్రాయుచున్నారు. "లోధ్ర వలనకలిగిన లాభములకై మీకుమిక్కిలికృతజ్ఞుడను, బాధపడుచుండు స్త్రీలకు అది దివ్యవరమని నేను చెప్పవలసియున్నది."

3౦ యేండ్లుగా అందరిమెప్పును బొందిన బలవర్ధకౌషధము

మీకెమిస్టునుండి ఒకసీసా కొనుడు. లేనిచో క్రిందివారినుండి తెప్పించుకొనుడు.

కేసరికుటీరం, ఇండియన్ కెమిస్టు అండ్ డ్రగిస్టు, మద్రాసు.

ఆంధ్ర జిల్లాలకు సోల్ ఏజంట్లు:—

మెస్సర్సు. సీతారాం జనరల్ స్టోర్సు. మెయిన్ రోడ్డు, బెజవాడ.

గోలకొండపత్రిక
(శ్రీయువనామ సం|| వైశాఖ బ|| ౧౩)
గురువారము

శ్రీ. శే. పండిత కేశవరావుగారు

నిజాంరాష్ట్ర పితామహుడు (Grand Old man of Hyderabad) అని ప్రసిద్ధిగాంచిన పండిత కేశవరావుగారు కీర్తిశేషులైన ౧౯౩౨ ౧౩౪౪ ఫ నాటికి మూడుసంవత్సరముల కాలము గడచి నాల్గవ సంవత్సరమారంభమైనది. ఈసందర్భమున వీరిసేవను స్మరించకుండుట దేశీయులయొక్క కృతఘ్నతాదోషమునా పాదించునని చెప్పవలసియున్నది.

కేశవరావుగారు పర్భనిజిల్లాలోని "కోరటు" గ్రామమున నొకబీదబ్రాహ్మణకుటుంబమున ౧౨౭౭సంవత్సరమున జననమొందిరి. వీరి తండ్రిగారు ఒకపైశ్యగృహస్థునివద్ద నెలకు ఎనిమిది రూపాయలజీతముపైన కుటుంబపోషణముచేసికొనుచుండువాడని కీర్తిశేషుడే చెప్పుచుండెను.

ఇట్టిస్థితియందు వీరుగొప్పగావిద్యనభ్యసించుట అసాధ్యముకదా. కనుక వీరితండ్రిగారు తనకుమారుని గుల్బర్గాయందు ఒకసాధారణ ఉద్యోగమునందున్న యొల్లునివద్దకంపెను. అచ్చటవీరు పైతేటుగా పనిచేసి అప్పుడప్పుడు నాలుగుమాటలు ఉర్దూనేర్చుకొని అభివృద్ధిచేయనుచున్నను ఇలవాటుపడిరి. వీరిబావ, హరిరావుగారు ౧౮౦ తహసిలీలో వీరికితహసీలుకచేరిలో నెలకు ౧౫ల ఉద్యోగమునిప్పించిరి. మూడుసంవత్సరములతరువాత సదరుఅదాలతు కార్యాలయములో ౩౦రూపాయలఉద్యోగముదొరికెను ఉద్యోగముచేయుచుండియే ౧౮౮౯ ఫసిలిలో జూనియరు పరీక్షలో మొదటితరగతియందును, వకీలు పరీక్షలో రెండవతరగతియందును ఉత్తీర్ణులైరి. ౧౩౦౦ ఫసిలితరువాత గుల్బర్గాలో వకీలుపని నారంభించి ౬ సంవత్సరములతరువాత హైదరాబాదుకు వచ్చి యచ్చటహైకోర్టునందు న్యాయవాదవృత్తినారంభించిరి. ఈవృత్తియందు క్రమముగా గొప్పఖ్యాతిపొంది ౧౩౨౧లో హైకోర్టున్యాయమూర్తిగా నియోగింపబడిరి. ఈఉద్యోగమునుండి ౧౩౩౫ ఉపకారవేతనముపైన తొలగిరి. తరువాత చావువరకు న్యాయవాదవృత్తియందుండిరి. అదినామమాత్రమే. వీరు ౧౨ ఆర్దిబెహష్తు ఫసిలీనాడు దివంగతులైరి.

దాది

యందు వీరు అత్యల్పస్థితినుండి జీవితమారంభించి నెలకుసుమారు ఐదువేలరూప్యములవరకు గలిగిరి. వీరిప్రతిష్ఠ — కేవలమువకీలుగా న్యాయవాదులకువకస్తగాను వృత్తిగౌరవమువారు కను — నిజాంరాష్ట్రమందంతటను వ్యాపించియుండెను.

దునగరమునందునను, జిల్లాలలోను ప్రాంతములలో ముఖ్యము) వీరుగొప్పకృషిసలిపిరి. వీరిసహాయము పాఠశాలలకు, విద్యాసంస్థలకు, వ్యాయామశాలలకు వ్యక్తులకు ఎంతో లభించెను. రాష్ట్రమునకేగాక (బ్రిటిషిండియా లోని అనేకసంస్థలకు వీరిచ్చినదానములు ప్రశంసింపబడినవి. ముఖ్యముగా బొంబాయిప్రాంతములోని పవిద్యావైజ్ఞానికచారిత్రికసంస్థగాని వీరియౌదార్యముపొందనిదిలేదని చెప్పవచ్చునని ప్రాంతవాసులవలన దెలిసినది మననగరమునందును వీరియౌదార్యము ఎక్కువగాపొందినవి. మహారాష్ట్రసంస్థలైనను తదితరసంస్థలుకూడ కృషిచేసినచోట ఉపకృతిని పొందకపోలేదు.

సంఘసంస్కారము

హిందూసంఘసంస్కారోద్యమము వీరికి చాలయిష్టమైనయుద్యమము. రాష్ట్రమునజరిగిన సంఘసంస్కారమహాసభలలో (ఇట్టివిజరిగినదని జ్ఞాపకము) ప్రతిదానియందును వీరు ముఖ్యభాగము గైకొని జయప్రదముగా నెరవేర్చిరి. మతవిషయమున వీరికార్యసమాజసిద్ధాంతము లెక్కువ యిష్టముగానుండినమాట నిశ్చయమే. కాని యథార్థమైన సంఘసంస్కారమునందుగల యభివేశమే వారినామతమునకనుయాయునిగా జేసినదని మాతలంపు.

ఆర్యసమాజము

ఈసంస్థకుతదుద్యమవ్యాప్తికి వీరుచేసినకృషి నిరుపమానము. ౪౧ సంవత్సరములకాలమునుండి ఈయుద్యమము నగరమునకలదుగదా. దీనిలో ౩౯సంవత్సరములసమాజచరిత్ర వీరి సేవాఫలితమేయనిచెప్పవచ్చును. బ్రిటిషిండియామాటెట్లుండినను, హైదరాబాదు రాజ్యమునమాత్రము హిందువులయందు ప్రబోధము, స్వతంత్రభావము కలిగించినదియు, కలిగించుచున్నదియు, కలిగించబోవుచున్నదియు ఆర్యసమాజమేయని నిరభ్యంతరముగా జెప్పవచ్చును. ఇట్టిమహాదుద్యమము వీరియాశ్రమునసే యభివృద్ధిసదిసది! వీరుతమకుమారుని ౮ సం. వసిబాలుని హరిద్వారములోని గురుకులవాసమున ౧౦ సంవత్సరములకాలము గృహమునకు రాకుండనుంచిరి. స్నాతకపదవినందికసివప యునక్రుడైన వినాయకరావు విద్యాలంకారబిరుదమునంది స్వస్థానమునకు వచ్చెను. గురుకులవాసనిర్బంధములకు తనపసివానిని తనభార్యయుద్దేశమునకు ప్రతిఘటించి లోబరచిన వివేకసంపన్నగృహస్థుని ధైర్యసాహసములు ఆకాలమున అసాధారణప్రశంసకు పాత్రములే. ఇప్పుడువినాయకరావు బారిస్టరు ఎల్. ఎల్. బి. నగరములోని ఆర్యసమాజమునకధ్యక్షుడై పెద్దల మార్గమును భక్తితో ననుగమించుచున్నాడు!

విద్యావిషయములు

వీరువిద్యకై బాల్యమున పేదరికముచేత ఒకపైసాయైనను ఖర్చుకాకపోయినను వీరు దేశీయుల విద్యకొరకు వేలకువేలర్పించిరి. గుల్బర్గాలోని నూతనవిద్యాలయము, నగరములోనివివేకవర్ధనీ, బేగముపేటలోని కన్యాగురుకులము, మున్నగు నెన్నియోసంస్థలకు విరాళములిచ్చితోడ్పడిరి. ఎందరోవిద్యార్థులకు ప్రతిమాసమువేతనమిచ్చి సహాయముచేసిరి. ఫర్గుసన్ కాలేజి, కార్వే మహిళా విద్యాలయము, మొదలగునవి గొప్పగొప్ప మొత్తములపొందినవి. చిల్లరచందాలుపొందిన సంస్థలు ఇన్ని అన్ని యని చెప్పవీలులేదు.

విద్యామహాసభలు రెండు నగరమున గొప్పగా జరిపించి తోడుపడిరి. సాహిత్య పరిషత్తుయొక్కయు, ధర్మపరిషత్తుయొక్కయు సమావేశములు జరిపించిరి. గ్రంథాలయసభలు మొదలగువాని నెన్నియోచేయుచుండిరి.

నిజాంరాష్ట్రాంధ్రమహాసభలు

ప్రథమ ద్వితీయమహాసభలలో తెలంగాణములోని దూరదూరములగు ప్రాంతములకు వచ్చివచ్చినవారిని మహాసభలకు వచ్చుటయున వారికద్భుతమగును త్సాహము. మూడవ సభవరకు వారుకీర్తిశేషులైనందుకు ఆంధ్రులుసంతాపము దెల్పిరి.

ఆంధ్రోద్యమమున వారెక్కువ పాల్గొనుటకు భాషాసంబంధము లేకపోవుట కారణమైనను హైదరాబాదులోని కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమందిర నిర్మాణమున ధనసహాయ మొనగియు, అచ్చటికివలుమారువచ్చి యుపన్యాసముల సల్పియు, నల్లగొండ మొదలగుప్రాంతములందలి సభలదర్శించియు నీయుద్యమమునకు బలము కలిగించినట్లు నిర్వివాదాంశము.

రాజకీయములు

నిజాంరాష్ట్రములో రాజకీయోద్యమమునకు ఎంతయవకాశముకలదో ఎరిగినవారికి కేశవరావుగారిసేవయొక్క ప్రాధాన్యత తెలియకుండజాలదు. "నేటిగా రాజకీయమందిరము ప్రవేశింపవీలులేక మనమ్ము దొడ్డిదారిన ప్రవేశింపవలసినవారమైనాము" అనిసారనుచుండిరి. హైకోర్టు జడ్జి. పనివదలుకొనినతరువాత శాసనశాఖయందు పనిచేయుదురని కొందరాశించిరి కాని యది నెరవేరలేదు. వకీలుగానున్న కాలమున స్టేటురిఫారము అసోసియేషనుకు ఉపాధ్యక్షులుగానుండిరి. ఆకాలపుపొలిటికలు కాన్ఫరెన్సునాటికి వారుపకారవేతనముపొందువారైనందున నిర్బంధములకులోబడవలసివచ్చినది. కాని మహాసభయందు [illegible] రాజకీయ [illegible] మహాసభలలో [illegible] ఉపన్యాసములు రాజకీయములని [illegible] అనుమానించినవారు కొందరు [illegible] తమ్ముడు [illegible] ను తేదు.

న్యాయమూర్తి

[illegible] ఉద్యోగము వహించిరి. తమకర్తవ్యముల తృప్తికరముగా నెరవేర్చిరి. కాని తమ స్వాతంత్ర్యభావములవదలలేదు. ఆకాలములో వారు తమకుపూర్వము విస్మయజసంస్థలతో సంబంధముండెనో (రాజకీయేతరములగు అన్నిటితోను) వానిని నిలుపుకొనుటకు ప్రభుత్వమువారికి వ్రాసికొని సెలవుపొందిరి. ఈవిషయమున వీరిపర్తనమువీరితరువాతివారికి ఆదర్శప్రాయముగా నుండదగినదియైయున్నదని నిష్పాక్షికవ్యాదయులకలవారెవరైనను ఒప్పుకొనకతప్పదు.

మొత్తముమీద

ఈయన నిజాంరాష్ట్రమున విఖ్యాతుడగు వ్యక్తి. శాసననిర్మాణసభ్యుడుగ ౨౦సంవత్సరముల కాలము పనిచేసినవాడు. హిందూసంఘాభిమాని అయ్యును పరమతస్థులతో విముఖుడుగనుండలేదు. ప్రజాహిత కార్యముల పట్ల నిరుపమానమగు అభిమానము కలవాడు. ప్రజాహిత జీవనము నీరాష్ట్రమున అస్తిత్వమునకు దెచ్చిన ఉదారభావుడు. మాటలందు కాఠిన్యమనుమాట ఎరుగనివాడు. సహనశీలి. బాల్యమున గొప్పవిద్య నార్జించలేకపోయినను గ్రంథపఠనముచే ఆధునికకాలమునను వెనుకబడకుండనిలిచిన ధీరుడు. వీరియాదర్శము నిజాంరాష్ట్రవాసులకు అనుకరణీయముగా నుండవలయును వీరిస్మారక చిహ్నమును స్థాపించుట దేశీయుల పవిత్రధర్మమని సూచించుచున్నాము.